క్లుప్తంగా

మండలాల సమన్వయ కర్తల ఎంపిక

అయిజ: పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్‌హాల్లో గురువారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొగ్గల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండలాల సమన్వయకర్తలను ఎంపిక చేశారు. రాజోళి మండలం బోయ వీరేష్, అయిజ రవి యాదవ్, వడ్డెపల్లి బంగారు కిశోర్‌లను సమన్వయ కర్తలుగా ఎంపిక చేశారు. కార్యక్రమంలో బుచ్చిబాబు, నాగేష్ యాదవ్, వీరేష్, లవన్న పాల్గొన్నారు.

పాతపాలెంలో హెల్త్‌క్యాంప్



కేటీదొడ్డి: మండలంలోని పాతపాలెం గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకుడు వెంకట్‌రెడ్డి మనువరాలు యోదరెడ్డి పుట్టినరోజు సందర్భంగా హెల్త్‌క్యాంపు ఏర్పాటు చేశారు. బురెడిపల్లి సర్పంచ్ బండ్ల జ్యోతి హాజరై హెల్త్‌క్యాంప్‌ను ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజున ఏదైనా సమాజానికి ఉపయోగపడేలా మంచి పని చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్‌ఎంపీపీ రామకృష్ణనాయుడు, నాయకులు చక్రధర్, వెంకన్‌గౌడు, గోపి, నవీన్‌కుమార్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



అయిజ: పట్టణంలో నిర్మించనున్న సుంకులమ్మ, లింగమయ్య ఆలయాల నిర్మాణానికి బీఆర్‌ఎస్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఆయన నివాసంలో ఆలయ కమిటీ సభ్యులకు రూ.50 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో సుంకులమ్మ, లింగమయ్య ఆలయాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గోకారమయ్యకు ప్రత్యేక పూజలు



మానవపాడు: మండల కేంద్రంలో గోకారమయ్యకు గ్రామపెద్దలు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పూరవీధుల గుండా ఊరేగించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంట దిగుబడులతో రైతులు కళకళలాడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

సింహగర్జన విజయవంతం చేయండి



అయిజ: హైదరాబాద్‌లోని సురూర్‌నగర్ స్టేడియంలో ఈనెల 10 నిర్వహించనున్న బీసీల సింహగర్జనకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం బహుజన రాజ్య సమితి సభ్యులు విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వినోద్‌కుమార్, రాజు, లక్ష్మణ్, భీమన్న, వెంకట్రాముడు, భరత్, సాగర్, రాజు పాల్గొన్నారు.

పరామర్శించిన ఎమ్మెల్సీ చల్లా

శాంతినగర్: వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పైపాడుకు చెందిన మాజీ సర్పంచ్ భర్త రాముడును ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి గురువారం పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతూ కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించి త్వరగా కోలుకునేలా చేయాలని డాక్టర్లకు ఎమ్మెల్సీ సూచించారు.

ఘనంగా సన్మానం



గద్వాల అర్బన్: శ్రీకృష్ణజన్మాష్టమిని పురస్కరించుకొని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు వెంకటేష్, జ్యోత్స్న, ఎంబీబీఎస్ సీటు సాధించిన అమృతలను జిల్లా కేంద్రంలో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్లో గురువారం ఘనంగా సన్మానించారు. యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండల వెంకట్రాములు, పట్టణ అధ్యక్షుడు సాయిబాబ, నాయకులు శ్రీనివాసులు, మహేందర్, వెంకటేష్, భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు.



మానవపాడులో కోలాటం వేస్తున్న పిల్లలు, మహిళలు



ఎక్లాస్‌పురంలో పూజలు చేస్తున్న ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

గద్వాల: జిల్లా వ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని గాంధీచౌక్ కృష్ణమందిరం, చెన్నకేశవ స్వామి ఆలయం, వేదనగర్‌లోని పాండురంగస్వామి ఆలయాలు శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగాయి. రేవల్లె, వీరాపురం, మల్దకల్ మండలం సద్దలోనిపల్లి, అయిజలోని వేణిసోంపురం, అలంపూర్, బీచుపల్లి, ధరూర్, శాంతినగర్ గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సద్దలోనిపల్లిలో జెడ్పీ చైర్‌పర్సన్ సరిత పాల్గొని పూజలు చేశారు. సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, విశ్రాంత వైద్యురాలు సుహాసినిరెడ్డి, సర్పంచ్ జ్యోతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం, సరస్వతీ శిశుమందిరంలో వేడుకలు నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణతో అలరించారు. వేడుకలకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

సద్దలోనిపల్లిలో..

మల్దకల్: మండలంలోని సద్దలోనిపల్లి శ్రీకృష్ణ స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఆలయ అర్చకులు కృష్ణమూర్తి ఆచారి, పాండురంగాచారి స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి బిందెసేవ, గీతాపారాయణం, ప్రభోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్, ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.



గద్వాల పాండురంగస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

కేటీదొడ్డి: మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల ఆలయాల్లో పెద్ద సంఖ్యలో హాజరై భక్తులు పూజలు చేశారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు అలరించి, ఆలయ ఆవరణలో ఉట్టి కొట్టారు.

'చిన్న' కృష్ణులు

ధరూరు: శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మాల్‌దొడ్డికి చెందిన చిన్నారులను చిన్న కృష్ణుడి వేషధారణలో అలరించారు.

మానవపాడు: మండల కేంద్రంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకలలో కోలాటం, నృత్యప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దలు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కేటీదొడ్డి: మండలంలోని గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అందరిని అలరించారు. చిలిపి చేష్టలతో సందడి చేసి ఆలయ ఆవరణలో ఉట్టి కొట్టారు.



ధరూర్‌లో..

ఘనంగా శోభాయాత్ర

అయిజ: శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని గురువారం ఉదయం మండల కేంద్రంలో, మధ్యాహ్నం మండల పరిధిలోని ఎక్లాస్పురంలో శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహాన్ని భక్తులు పల్లకీలో ఊరేగించారు. శోభాయాత్రలో ఎంపీపీ నాగేశ్వర్‌రెడ్డి, ఎక్లాస్పురంలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ పాల్గొన్నారు.



శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహం ఊరేగింపులో పల్లకీ మోస్తున్న ఎంపీపీ నాగేశ్వర్‌రెడ్డి



మానవపాడు వేడుకల్లో పాల్గొన్న యాదవ సంఘం సభ్యులు

సహకార సంఘాల్లో డిజిటల్ సేవలు



కలుగోట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

- కామన్ సర్వీస్ సెంటర్లకు అనుమతి
- రైతులకు, ప్రజలకు అందుబాటులో..

ఉండవెల్లి: సహకార సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అన్ని సంఘాల్లో సాధారణ సేవా కేంద్రాలు(కామన్ సర్వీస్ సెంటర్లు) ఏర్పాటు చేసేందుకు అనుమతి నిచ్చింది. రైతులకు రుణాలు ఇవ్వడం, విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల విక్రయం, వరి ధాన్యాలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది. అలంపూర్ డివిజన్‌లో అలంపూర్, క్యాతూరు, కలుగోట్ల, మానవపాడు, అయిజ, వడ్డేపల్లి సహకార సంఘాలున్నాయి. వాటిలో కామన్ సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు.

ప్రజలకు చేరువైన సేవలు..

కామన్ సర్వీస్ సెంటర్ల ఏర్పాటుతో ప్రస్తుతం మీ సేవ కేంద్రాల్లో అందించే సేవలన్నీ ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలు వివిధ పత్రాలకు దరఖాస్తు చేసుకోవడానికి పట్టణ, మండల కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోంది. మండల కేంద్రానికి వెళ్లకుండానే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సేవలు అందించేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తోంది.



అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

సేవలందించడమే లక్ష్యం..



రైతులకు, ప్రజలకు అన్ని రకాల సేవలు సింగిల్ విండో ద్వారా అందించడమే లక్ష్యం. ఇప్పటికే అన్ని రకాల సేవలందిస్తున్నప్పటికీ డిజిటల్ అవుతుండడంతో దానికి తగ్గటుగా సింగిల్ విండో తయారు చేస్తున్నాం. అయిజకు త్వరలో జనరిక్ మందుల అమ్మకానికి ఎంపికైంది.

– మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్, అయిజ

అన్నిటికీ అనుమతులిస్తున్నాం..

ప్రతి పీఏసీఎస్‌కు కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. మండలానికి ఒకటి మీసేవ కేంద్రాలను అందిస్తున్నాం. అయిజ, అలంపూర్ పూర్తవుతాయి. వడ్డేపల్లి, కలుగోట్లలో కూడా పరిశీలిస్తున్నాం. రైతులకు అన్ని రకాల డిజిటల్ సేవలు అందుబాటులో ఉండేలా అనుమతులిస్తున్నాం.

– శ్రీకాంత్, సీఎస్‌సీ జిల్లా మేనేజర్

సహకార సంఘాల బలోపేతం..

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి కామన్ సర్వీస్ సెంటర్ల ఏర్పాటుకు ముందుకొచ్చే వాటికి డీసీసీబీ సహకారం అందిస్తోంది. అలంపూర్ డివిజన్‌లోని అయిజలో మీసేవ కేంద్రం ఏర్పాట్లు పూర్తయ్యాయి. అలంపూర్, వడ్డేపల్లి కేంద్రాలకు అనుమతులొచ్చాయి.

రోడ్లున్నా.. పల్లె'వెలుగు' రాదాయె!

- ఆర్టీసీ సౌకర్యం లేక ప్రయాణికుల అవస్థలు
- ప్రమాదకరంగా ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం
- పట్టించుకోని పాలకులు, అధికారులు

ఎర్రవల్లిచౌరస్తా: రోడ్డు సౌకర్యం ఉన్నా, పల్లెలకు ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటిక్యాల మండలంలో ఎర్రవలి చౌరస్తా నుంచి షేకుపల్లి మీదుగా సాసనూలు, దువాసిపల్లి, వీరాపురం, కారుపాకుల, పాత గార్లపాడు వరకు బీటీ రోడ్డు ఉన్నా, బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులతో ప్రయాణించాల్సి వస్తోంది. పొగాకు కంపెనీ నుంచి మునగాల, ఇటిక్యాల మండల కేంద్రం, ఉదండాపురం, చాగాపురం, షాబాద్, సాతర్ల, వావిలాల వరకు బీటీరోడ్డు సౌకర్యం ఉంది. ఆర్టీసీ బస్సు సకాలంలో రాకపోవడంతో వందల సంఖ్యలో ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రైవేట్ ఆటోల్లో వెళ్లాల్సి వస్తోంది.

పల్లె ప్రజల ఇబ్బందులు..

ఇటిక్యాల మండలంలో గ్రామాలకు అంతకు ముందు గద్వాల డిపో నుంచి మూడు రూట్లలో ఉదయం నుంచి రాత్రి వరకు పల్లెల మీదుగా ఆర్టీసీ బస్సులు తిరిగేవి. కరోనా కారణంగా లాక్‌డౌన్ నుంచి కేవలం విద్యార్థుల కోసమే ఉదయం, సాయంత్రం ఒకసారి మాత్రమే తిరుగుతోంది. బస్సు సౌకర్యం లేక ప్రజలు ప్రైవేట్ వాహనాలు ఆశ్రయిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు.



పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులు



బొలెరోలో ఎక్కించుకున్న వాహనదారుడు

ప్రైవేట్ వాహనాల ఇష్టారాజ్యం..

నిత్యం మండల కేంద్రంతో పాటు ఎర్రవల్లి చౌరస్తాకు వివిధ పనుల కోసం వెళ్లే ప్రజలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో వాహనదారులు ఇష్టానుసారంగా పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తూ ప్రమాదాలకు గురి చేస్తున్నారు. దీనికి తోడు అధిక చార్జీలు వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పల్లెలకు ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి..



ఎర్రవల్లిచౌరస్తా నుంచి షేకుపల్లి మీదుగా కారుపాకులకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు లేక ప్రయాణించడానికి ఇబ్బందులు పడుతున్నాం. పనుల నిమిత్తం ఇతర గ్రామాలకు వెళ్లాల్సి వస్తే ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. ప్రయాణికులు నిత్యం ఎదుర్కొంటున్న ప్రయాణ సమస్యను తీర్చేందుకు పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించాలి.

– రవికుమార్, కారుపాకుల

ఉన్నతాధికారులు స్పందించాలి..



పల్లెలకు బస్సులు నడపాలని పలుమార్లు స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా నేటి వరకు సమస్య పరిష్కారం కాలేదు. దీంతో రోజూ ద్విచక్రవాహనాలపై, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణం చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– రామాంజనేయులు, సాసనూలు

పన్ను భారాన్ని తగ్గించాలి

అయిజ: కేంద్ర ప్రభుత్వం పేదలపై పడుతున్న పన్ను భారాన్ని తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో హమాలీలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పన్ను రూపంలో పేదలపై భారాలు మోపుతూ పెట్టుబడిదారులకు లాభాలు తెచ్చిపెడుతోందని పేర్కొన్నారు. 9ఏళ్ల కాలంలో వంటగ్యాస్‌పై రూ.800 పెంచి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రూ.200 తగ్గించిందన్నారు. జీఎస్‌టీ పేరుతో ప్రజలువాడే ప్రతి వస్తువుపైన పన్ను పెంచి భారాలు వేసిందన్నారు. పెట్టుబడిదారులకు మాత్రం రూ.లక్షల కోట్లు రాయితీ ఇస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయూ, హమాలీ, రిక్షా, ఆటో సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి

పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు



కంచుపాడులో పత్తి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

మానవపాడు: వర్షకాలంలో సాగు చేసిన పంటలను మండలంలోని జల్లాపురం, చందూరు గ్రామాల్లోని పంటలను క్షేత్రస్థాయిలో సస్యరక్షణకు గురువారం డివిజన్ వ్యవసాయ సంచాలకులు సక్రినాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సాగుచేసిన మొక్కజొన్న, పత్తి, కంది పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇటీవల కురిసిన వర్షాలకు చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పత్తి పంటలో తామర పురుగు ఉధృతి అధికంగా ఉందన్నారు. తలమాడు తెగులు వల్ల వ్యాపిస్తుందన్నారు. దీనివల్ల గూడు, కాయ ఎండిపోయి రాలిపోతుందన్నారు. ఈ వైరస్ వయ్యారిభామ కలుపుమొక్కలో ఎక్కువగా ఉంటుందని, కలుపునివారణ చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

ఉండవెల్లి: మండలంలోని కంచుపాడు, తక్కశిల గ్రామాల్లో పత్తి, మిరప, కంది పంటలను క్షేత్రస్థాయిలో ఏడీఏ సక్రియ నాయక్ పరిశీలించారు. కంచుపాడులో మిరప, కంది పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఎరువులు, మందులు పిచికారీ చేసే సమయంలో ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎరువుల దుకాణాల్లో రైతులకు రశీదులు ఇవ్వాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని ఎరువుల విక్రయదారులకు సూచించారు. ఆయనతో పాటు ఏఈఓ శిల్ప ఉన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

అలంపూర్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడదామని సీపీఎం మండల కార్యదర్శి నరసింహ పిలుపునిచ్చారు. అలంపూర్ పట్టణంలోని గాంధీ చౌక్‌లో కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధరలు 200 శాతం పెరిగాయన్నారు. దేశంలో నిరుద్యోగం, ఉపాధి హామీ పథకాలను కుదించారన్నారు. ప్రభుత్వ సంపదను కార్పొరేట్, ప్రైవేటు సంస్థలకు చౌకగా అప్పగించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, ఏలీయా, సీఐటీయూ నాయకులు చాందుబాష, శ్రీనివాసులు, నజీర్, నరసింహ, ఓబులేష్, కృష్ణ ఉన్నారు.

(సీపీఎం ఐటమ్స్ అన్ని క్లబ్ చేయాలి)

ధరల నియంత్రణలో కేంద్రం విఫలం..

గట్టు: ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా నాయకులు వీవీ నర్సింహా పేర్కొన్నారు. మండల కేంద్రంలో ధరల పెరుగుదలపై సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. దేశ వ్యాప్తంగా నిత్యవసర వస్తువుల ధరలు, నిరుద్యోగ సమస్య పెరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల మధ్య కులాల చిచ్చు పెడుతోందన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద, సీపీఎం నాయకులు తిములమ్మ, బలరాముడు, గోవిందుస్వామి, వెంకటేష్, కృష్ణ పాల్గొన్నారు.



అలంపూర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

సీడ్‌పత్తి రైతులను ఆదుకోవాలి

గద్వాల అర్బన్: నడిగడ్డలో ఎర్రతెగులుతో నష్టపోయిన సీడ్‌పత్తి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా నాయకులు పాండురంగారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 20ఏళ్లుగా రైతులు సీడ్‌పత్తిని సాగు చేస్తున్నారని, ప్రతిఏటా ఎర్రతెగులు సోకి పంట నష్టం జరుగుతుందన్నారు. దీంతో రైతులు సుమారు రూ.50వేల వరకు నష్టపోతున్నారన్నారు. ప్యాకెటు ధర రూ.700 ఇవ్వాలని, పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, డిసెంబర్‌లో జిన్నింగ్ అయిన తర్వాత మార్చి, ఏప్రిల్ నెలల్లోగా రైతులకు డబ్బులు చెల్లించాలన్నారు. సమావేశంలో నాయకులు వివి నర్సింహ, సీతారాములు, సులేమాన్, శివన్న ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాండురంగారెడ్డి

ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి



సమావేశంలో పాల్గొన్న దళిత ఉపకులాల నాయకులు

శాంతినగర్: అక్టోబర్ 4న నిర్వహించే దళిత ఉపకులాల ఆత్మగౌరవ సభను విజయవంతంచేయాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు నారకొండయ్య పిలుపునిచ్చారు. ఉపకులాలకు సంబంధించిన ఆయా గ్రామాల నాయకులతో గురువారం శాంతినగర్‌లో సమావేశం నిర్వహించారు. దళితుల్లో అత్యంత వెనుకబడిన 57 ఉపకులాల సమస్యల పరిష్కారం కోసం వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేశం పిలుపుమేరకు అక్టోబర్ 4న హైదరాబాద్‌లో లక్షమందితో ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు ముఖ్యఅతిథిగా అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ హాజరవుతారని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఉపకులాల వారు తరలొచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దిబ్బనకంటి రంగన్న, బీఆర్‌ఎస్సీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య పాల్గొన్నారు.

గేటు అపహరణ

గద్వాల క్రైం: ఇంటి ఆవరణలోని ఇనుప గేటును ఎత్తుకెళ్లిన ఘటన గురువారం పట్టణంలోని మోమిన్ మహల్లా కాలనీలో చోటుచేసుకుంది. ఇంటి యజమాని షబ్బీర్ కథనం ప్రకారం.. ఇంటి ఆవరణలో గేటు ఏర్పాటుకు ఇటీవల ఇనుప గేటును కొనుగోలు చేశాడు. గుర్తు తెలియని వ్యక్తి గేటును ఎత్తుకెళ్లాడు. ఈ విషయంపై పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

ఆర్థికసాయం అందజేత

గద్వాల అర్బన్: మండలంలోని బీరెల్లికి చెందిన నాగరాజు మూడేళ్ల క్రితం బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో రోడ్డు ప్రమాదంతో గాయాలై స్వగ్రామంలో ఇంట్లోనే ఉంటున్నాడు. వారం రోజుల క్రితం హార్ట్ ఎటాక్ రావడంతో చికిత్సకోసం హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. గుండెలో మూడు రంధ్రాలు బ్లాక్ అయినట్లు వైద్యులు తెలిపారు. దీంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో సోషల్ రెస్పాన్సిబులిటీ బృందం సభ్యులు బాధితుడికి రూ.36వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సోషల్ రెస్పాన్సిబులిటీ బృందం సభ్యులు రామాంజనేయులు, ప్రసాద్, అశోక్, శ్రీనివాస్ ఉన్నారు.